**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.05.10.2018.**

## <u>దాడి చేసిన కేసులో నలుగురు నిందితులకు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పటమట పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.26/2016 సెక్షన్ 324 రెడ్ విత్ 34 ఐ.పి.సి** కేసులో నిందితులైన విజయవాడ, రామవరప్పాడుకు చెందిన 1) మెండే అప్పారావు(52), 2) మెండే వెంకటేశ్వర రావు(32), 3) కొంగన రమేష్ బాబు(31), 4) కొంగన వెంకటేశ్వర రావు(30)లపై నేరం రుజువైనందున ది.05.10.2018న 8వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు నిందితులకు రూ.6,000 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఫిర్యాది దాడుదైన రామవరప్పాడుకు చెందిన గుండాబత్తుల సుబ్బయ్య(35)పై నిందితులు వారు పేకాటలు పెట్టిస్తున్నారని పోలీసువారికి సమాచారం ఇచ్చి పట్టించాడనే అనుమానంతో పై నలుగురు నిందితులు ది.15.01.2016వ తేది మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో పై నలుగురు నిందితులు సుబ్బయ్య పొలం నుండి తిరిగు వస్తుండగా కాపలా కాచి రామవరప్పాడు రైల్వే క్యాబిన్ వద్ద కర్రతో దాడి చేసి గాయపరచడం జరిగింది.

ఈ క్రమంలో ఫిర్యాది దాడుదైన రామవరప్పాడుకు చెందిన గుండాబత్తుల సుబ్బయ్య(35) ఇచ్చిన ఫిర్యారు మేరకు పటమట పోలీస్‌స్టేషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ వై.ఎస్.రమేష్ గారు కేసు నమోదు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా దాడిచేసిన విజయవాడ, రామవరప్పాడుకు చెందిన 1) మెండే అప్పారావు(52), 2) మెండే వెంకటేశ్వర రావు(32), 3) కొంగన రమేష్ బాబు(31), 4) కొంగన వెంకటేశ్వర రావు(30)లను ది.21.01.2016న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ప్రాసిక్యూషన్ తరపున ఏపిపి శ్రీ అమీద్ గారు వాదనలు వినిపించగా, విజయవాడ, రామవరప్పాడుకు చెందిన 1) మెండే అప్పారావు(52), 2) మెండే వెంకటేశ్వర రావు(32), 3) కొంగన రమేష్ బాబు(31), 4) కొంగన వెంకటేశ్వర రావు(30)లపై నేరం రుజువు కావడంతో 8వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీ పి.తిరుమలరావు గారు, ది.05.10.18న నిందితులకు రూ.6,000 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---